ఆదివారం

ప్రజాశక్తి

డిసెంబర్ 1, 2002

ప్రపంచ స్థాయి స్పేస్ స్టేషన్

శ్రీహరికోట

హ్యాపీ బర్త్‌డే

(1-12-2002 నుండి 7-12-2002 వరకు)

బాజి
2సం॥, 1.12. 2000
అరుంద- చంద్రయ్య
ఆరుట్ల- రంగారెడ్డి

ఆర్. శాయి అమేఘ్
డిసెంబర్-1
శేషశైల- సత్యనారాయణ
పెద్దాపురం- తూ॥గో

పి.సాయిప్రతాప్
2సం॥, 1.12.2000
లక్ష్మమ్మ-వెంకటకోటండయ్య
కొనకనమిట్ల- ప్రకాశం

సౌమ్య- సాయితేజ (కవలలు)
డిసెంబర్-2
శ్రీదేవి- శంకర్
మిర్యాలగూడ- నల్లగొండ

పి.నాగప్రశాంత్
9సం॥, 2.12.1993
పద్మావతి-వెంకటరమణ
మదనపల్లి- చిత్తూరు

జి.నిర్మల
6సం॥, 2.12.1994
తులసమ్మ-బుచ్చిబాబు
కమలైపుట్టుగ-శ్రీకాకుళం

1సం॥, 2.12.2001
అనూరాధదేవి- శ్రీనివాసరావు
కుకట్‌పల్లి-హైదరాబాద్

ఎం.వికాస్
4సం॥, 4.12.1998
రమణి-రాజశేఖర్
అమలాపురం- తూ॥గో

చిట్టిప్రోలు హృషికేశ్
డిసెంబర్-5
మంజుల-వేణు
ఖమ్మం

ఎస్.రాజేశ్వరి
2సం॥, 6.12. 2000
అనిత-శ్రీను
అక్కారం- మహబూబ్‌నగర్

సి.సోహేల్
1సం॥, 6.12. 2001
నసీమా- షామీర్
ఓబుళదేవరచెరువు- అనంతపురం

మనీష
2సం॥, 7.12.2000
మహేశ్వరి- రాజు
పిన్నంచర్ల-మహబూబ్‌నగర్



నేస్తాలూ...

బొమ్మ చూశారుగా... చెట్టు. చెట్టు మీద పక్షులు.
ాలని ఆశగా చూసే పిల్లులు. పైకెక్కి తిందామా
గా ఇనుప ముళ్ల చక్రం వుంది మరి. అందుకని
వైపు చూస్తూ కూర్చున్నాయి. ఇంతకీ చెట్టుమీద
న్నాయి? జాగ్రత్తగా లెక్కించి జవాబు రాస్తారుగా...

రెండంతస్తుల ఇల్లు

నసీరుద్దీన్ ఓ ధనవంతుడి దగ్గర వంద బంగారు నాణాలను అప్పు తీసుకుని రెండంతస్తుల ఇల్లు కట్టించాడు. ఇల్లు భలే అందంగా వుంది. ఆ ఇల్లు చూసి నసీరుద్దీన్‌కు అప్పు ఇచ్చిన ధనవంతుడికి దురాశ పుట్టింది. పై అంతస్తును అప్పుకు వడ్డీకింద ఇవ్వమన్నాడు. లేకపోతే తన అప్పుగా ఇచ్చిన బంగారు నాణాలను తిరిగి ఇచ్చేయమని పట్టుబట్టాడు. ఇక చేసేదేమీలేక పై అంతస్తును ధనవంతుడికిచ్చాడు నసీరుద్దీన్. ధనవంతుడు భార్యాపిల్లలతో వచ్చి చేరాడు. కొద్ది రోజులయ్యాక ధనవంతుడికి కింద గోడను పగులగొడుతున్న శబ్దం వినిపించింది. వెంటనే కిందకి వచ్చి చూశాడు. ఏముంది! కింది అంతస్తుగోడ పగుల గొడుతున్నాడు నసీరుద్దీన్. 'ఏమిటయ్యా నీవు చేసేది? కింది అంతస్థు కూలగొడితే పై అంతస్తు కూలిపోదా? ఈ మాత్రం తెలియదా నీకు?' అన్నాడు కోపంగా. దానికి నసీరుద్దీన్ నవ్వుతూ 'నా అంతస్తు నా యిష్టం. పగులకొట్టుకుంటాను. నీ అంతస్తును ముట్టుకుంటే అడుగు' అన్నాడు. చివరికి ధనవంతుడు 'మిత్రమా! నీ అంతస్తును నాకు అమ్మేయ్' అన్నాడు. దానికి నసీరుద్దీన్ 'నీవు నా మేడ కొనాలంటే రెండు వందల బంగారు నాణాలు ఇవ్వాలి. ఒక్క నాణెం తక్కువ వున్నా తీసుకోను' అని తిరిగి గోడను కూలగొట్టనారంభించాడు. ఇక ధనవంతుడు గత్యంతరం లేక నసీరుద్దీన్‌కు రెండు వందల బంగారు నాణాలను ఇచ్చి ఇంటిని కొనుక్కొన్నాడు.

హాయ్...

ం స్నేహం శీర్షిక చూస్తున్నారుగా.
దా! కొంతమంది చిన్నారులు ఎంతో ఆసక్తిగా
కూడా పంపిస్తున్నారు. అందుకు వారిని
ాల్సిందే. కాని ఎక్కువ మంది నేస్తాలు తమ
క్లాసు, హాబీలు మాత్రమే రాసి పంపిస్తున్నారు.
ంచడంలేదు. ఇకనుంచి మీ వివరాలతోపాటు
జతచేయాలి. సరేనా!

చుక్కలు కలపండి



ఆన్‌లైన్ ఆఫ్... హాంఫట్... హా...!



రుక్మిణి

అంధ రాజ్యపు రాజుగారికి వుండుండో అద్భుతమైన ఆలోచన వచ్చేసింది. వచ్చిందే తడవుగా దాన్ని ముందు రాజధాని నగరంలో వెంటనే అమలు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశాడు. ఆదేశాల అంతు చిక్కని అధికార గణాన్ని అందర్ని అతలాకుతలం చేసింది.

ఆదేశం యొక్క అసలు విషయం ఏంటంటే "ఇవాల్టి నుండి రాజ్యంలో ఎవడూ.. ఎక్కడా ఎలాంటి కాగితాలూ వాడనవసరం లేదు." ఇది బాగానే వుంది. రాత కోతులు కూడదు... సరే... దేశంలో కాగితాలు గిలుక్కునే కవులే అరుదు. మరి గుళ్ళూ గోపురాలలో వాటి అవసరంలేనే లేదాయె! బదుల్లో ఇక రాతపని మానేసి కూతలతోనే కాలం వెళ్ళదీసుకోవచ్చని అయ్యవార్లందరూ ఆనందపడిపోయారు. అంతవరకూ బాగానే వుంది. అసలు ఆ 'ఆజ్ఞ' అందరికీ అన్ని రాజ్య విభాగాలకూ అమలు చేయమని అందించిన 'తీరే' అందరినీ ఆశ్చర్యంలో ముంచివేసింది. "ఔరా! మనరాజుగారెంత ముందు చూపుగలవారు. ఈ భూమండలంలో మన రాజుగారిని మించిన 'బుద్ధిశాలి' కాగడా పెట్టి వెదికినా ఎక్కడా కానరాడు. 'భేష్... భేష్'! అని అధికారులందరూ ఒకరి భుజాలు మరొకరు చరిచి మురిసిపోయారు! ఎందుకంటే ఇంతకుముందైతే రాజుగారు ఇలాంటి ఆదేశాలను 'ఆజ్ఞా పత్రాల' ద్వారా అన్ని డిపార్టుమెంటులకూ అందజేస్తే దాన్ని ఆయా సదరు అధికారులు, అమాత్యులు అందిపుచ్చుకుని, గుదిగుచ్చి 'కవిలకట్టలు' (ఫైళ్ళు)గా భద్రపరచి ఉత్తరోత్తరా ఏవైనా సందేహాలు కలిగితే దుమ్ముదులిపి వాటిని విప్పి చూసి, చదివి సరిచూసుకునే వారు.

ప్రస్తుతం ఈ ఆదేశం మాత్రం చాలా విచిత్రంగా ప్రధానాధికారి 'చెవి'న పడగానే, వారు వీలయినంత వరకూ తమ క్రింది ఉద్యోగులను చేరదీసి, దగ్గరగా పిలిచి వారి 'చెవు'ల్లో వివరంగా ఊది పారేశాడు. చెవిదగ్గర ఇది కాస్త కొత్తగా, ఇబ్బందిగా గిలిగింతలు పెట్టినట్లయినా... కిసకిసమంటే కసిక్కున చెవి కొరికిపారనూకుతారేమోనని వాళ్ళందరూ బిగబట్టుకుని, చెవి యొగ్గి విన్నారు.

"విన్నారు గదా! ఇకనుండీ మన రాజ్యంలో రాతకోతలన్నీ బంద్" ఎవరు ఎవరికి ఏ ఆజ్ఞా... సమాచారం అందించాలన్నా అది అట్లా చెవుల్లో వూది పెట్టాల్సిందే! కలాలూ... కాగితాలూ... వాటి వాడకం కఠినంగా నిషేధం... ఏదీ ఎక్కడా రాతకోతల్లో ఉండడానికి వీల్లేదంటే లేదు....!"

"హా..హాఁ.. మరి ప్రభూ... ప్రజలు వివిధ శాఖలకు సమర్పించాలనుకున్న విన్నపాలు... అర్జీల వ్యవహారాలూ.. ఎట్లా...!" ఒక క్రిందిస్థాయి వ్రాయసకాడు ధర్మ సందేహం వెలిబుచ్చాడు. ఇపుడిక విధి లేక మహా మంత్రుల వారు రాజుగారి ఆజ్ఞను మరింత ముందుకు సాగదీసి విపులీకరించి, దాన్లో తన స్వంత పరిజ్ఞానాన్ని కూడా కొంత జత చేయాల్సి వచ్చింది. తప్పదాయె!

"అంతేనయ్యా... వాళ్ళు కూడా అంతే! తలా ఒక కాగితం పుచ్చుకుని మన కార్యాలయాల వెంటబడితే గుట్టలు... గుట్టలు... చెత్తకాగితాల కుప్పలు తయారై పోతున్నాయి. వింతవింత వ్యాధులు రావచ్చు. వాండ్లను కూడా వాళ్ళ సమస్యలను మీ చెవుల్లో వూదమని చెవులప్పగించడవే మీరు చేయాల్సింది... అంతే!"

ఈ వివరణతో అధికారులందరూ కొయ్యబారి తెల్లమొహాలు వేశారు - ఎందుకంటే ఒక కారణం... రోజూ అనేక శాఖలలో అనేక రకాల సమస్యలను ప్రజలు తమ చెవుల్లో వూదేస్తుంటే వాటన్నింటినీ ఈ కొద్దిపాటి బుర్రకాయలో ఏక కాలంలో ఇముడ్చుకోవడం అంత తేలికైన సంగతేమీ కాదు. మరో సంగతి రోజూ వందలాది మందికి అట్లా తమ చెవుల్ని దొప్పల్లా అప్పజెప్పి కూర్చుంటే తాము వినీ... వినీ... పిచ్చిలేసి పోవడం ఖాయం! అంతేగాక అందులో ఎవడైనా తుంటరి అధాటున అందుకుని ఆ కర్ణాన్ని కాస్తా కరకరా నవిలి పారేస్తేనో.. ఆ ఆలోచన అందరినీ భయభ్రాంతుల్ని చేసి పారేసింది. కాస్తంత వయసు మళ్ళిన అమాత్యులు... అధికార్ల గొణుగుడు మరో విధంగా సాగింది!

"సరేనయ్యా... ఒకటి కాకపోతే రెండు చెవులూ జనాలకు వదిలేసి వింటాం! సరే... ఇంట్లో పెండ్లాంగారు చెప్పిన సంగతులే గుర్తుండి చావడం లేదాయె. అందులోనూ ఇది ఒకరోజు భాగోతం కాదు గదా! ప్రతిరోజూ ఇట్లా ఎన్ని సంగతులని గుర్తుంచు కుంటాం... బుర్రకాయలో ఇముడుతాయా.. గుర్తుం టాయా..." అని నసిగారు. కానీ తప్పదు గదా... ఆర్డరాయె!

"మరో సూచన.. ఇది మీ క్రింది స్థాయి అధికార గణానికీ ఇట్లాగే చెవిలో అందజేయవలె... వారునూ అంతే! ఇది అంచెలంచెలుగా గ్రామస్థాయి వరకూ అట్లా ప్రసారం జరిగి పోయినచో రాజ్యకార్యకలాపాలు మిక్కిలి వేగంగా జరిగిపోతాయని రాజుగారి అద్భుత, అమోఘమైన ఆలోచన. దేశ విదేశీ నిపుణుల సలహాలు...సూచనల మేరకు ఇది అతి ప్రతిష్టాత్మక పథకంగా మన రాజ్యంలో అమలు చేయబడుతున్న 'ఆన్‌లైన్' అధికారిక రాతకోతల్లేని ప్రణాళికాయెమరి!"

ఈ ఆజ్ఞలతో కొందరు హుషారుగా ఈలవేసి చప్పట్లు చరిచారు. ఎందుకంటే ఈ కాగితాల కట్టల బెడద వదిలిపోతుంది గదా! అంచెలంచెలుగా ఈ రాతకోతలు... పైకి పంపింది కిందికీ... కింద నుండి పైకీ... ఎడాపెడా... గిరాగిరా తిరిగే బాధ తప్పిపోతుంది. ఇంకో రహస్య మతలబు కూడా దీన్లో దాగుంది. కాగితాల మీద అక్షరాలు గికలడం వల్ల చేతులు పీక్కుపోవడం... తప్ప ఏ ప్రయోజనమూ కనిపించదాయె!

అట్లా ఆ రాజ్యంలో 'ఆన్‌లైన్'.. అక్షరాలు.. కాగితాలు లేని కార్యక్రమం మొత్తానికి పెద్ద సంచలనాన్నే కలిగించింది. పచారీ దుకాణాల వాళ్ళు మాత్రం మరీ ఇబ్బందులు పడాల్సి వచ్చింది. తమ ఖాతాదారులకిచ్చే సరుకుల వివరాలన్నీ వాళ్ళ చెవుల్లో వీళ్ళు.. వీళ్ళ చెవుల్లో వాళ్ళు వూదుకోవడం వల్ల లెక్కలుగట్టి మొత్తాలను గుర్తుంచుకోడం పెద్ద ఇబ్బందిగా మారింది. లెక్కల తేడాలు వచ్చి గలాటాలు మొదలయ్యాయి.

మరో తకరారేమిటంటే అధికార్ల చెవుల్లో 'ఆర్జీ గుసగుసలు' వినిపించిన జనం వాటి ఆరా అమలు కోసం మళ్లా మళ్ళా కార్యాలయాలకు రావడం... కొత్త ఆర్జీ దారులు... పెద్ద పెద్ద చాంతాడంత క్యూలు కట్టడం... ఈ లోపున అధికార్లు చెవులప్పగించి వినీవినీ మెదడు ఖరాబై బల్లలు చరిచి చిందులేయడం... తమలో తామే హైరానా పడి కృంగిపోవడం... బయట సమయం చాలక జనాల పెడబొబ్బలు... అంతా జాతర తంతుగా తయారయింది.

రాజ్యంలో లావాదేవీలన్నీ 'చెవిగుసగుసల' ద్వారానే జరగడం, అసలు కాగితం అనే పదార్థం అంటేనే అందరూ అంతెత్తున ఎగిరి పడడంతో చాలా సమస్యలు వచ్చిపడ్డాయి. చివరికి చావు కబుర్లు... పెళ్ళి కబుర్లకు కూడా 'చెవి'నే ఆశ్రయించాల్సిన పరిస్థితి కనుచూపు మేరలో కనిపించేసరికి జనాలు హాహాకారాలకు తగులుకున్నారు.

"మహాప్రభూ... అసలీ 'చెవి' ప్రయోగ ప్రయోజనం అంతుపట్టడం లేదు. జనం చీకాకు పడిపోతున్నారు. అసలు దీని వెనక మర్మం విప్పిచెబితేగానీ నాకు తత్వం బాధపడదాయె!" తీరిక జూసుకుని రాజుగారికి మహామంత్రి చెవిలో వూదాడు.

"బహుళ ప్రయోజనార్థం... ప్రజల అవసరాల కోసం... మన అవసరాల కోసం అంతులేని వాగ్దానాలను ఎడాఫెడా గుప్పించేస్తుంటాం.. అట్లాంటివన్నీ కాగితాల మీదికెక్కి సాక్ష్యంగా మనల్ని వెక్కిరిస్తాయి. వాటినెట్లాగూ మనమే మరిచిపోతాం కాబట్టి వాటిని మనం పట్టించుకునే పనే లేదాయె! రెండోది ఈ వినూత్న పాలన వల్ల మిగిలిన దేశాల వారు నివ్వెరపడి మన ఖ్యాతి పెరిగిపోతుంది. దీన్లో మన విలాసాలకూ... తిరుగుళ్ళకూ ఎంత ప్రజాధనం ఖర్చైనా... నొక్కేసినా ఎవడూ పట్టించుకునే పద్ధతే వుండదు.. అంతేగాక... మహామంత్రి చెవిలో ఈ రొదసాగుతుండగా ఆయనగారి బుర్రంతా తిమ్మిరెక్కి మొద్దుబారి పోతుంది!

★



అంతర్జాతీయ క్రీడాపటంలోకి విజయవాడ స్టేడియం

ఎం.రామకృష్ణ

ఇండియా, వెస్టిండీస్ జట్ల మధ్య జరిగిన వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రీడాపటంలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియం సుస్థిర స్థానాన్ని ఏర్పరచుకుంది. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా స్టేడియంను మ్యాచ్ నిర్వాహకులు తీర్చిదిద్దారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) రిఫరీ మైక్ ప్రోక్టర్, భారత జట్టు కోచ్ జాన్ రైట్ విజయవాడ స్టేడియంపై ప్రశంసల వర్షం కురిపించారు. బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్ అని, నిలకడగా బ్యాటింగ్ చేస్తే 350 పైన పరుగుల వరదకు అవకాశం ఉందని మ్యాచ్ జరగకముందే వారు తెలిపారు. ఈ స్టేడియంలో ఇంతవరకు 7 సౌత్‌జోన్ రంజీ మ్యాచ్‌లు, ఒక దిలీప్ ట్రోఫీ, ఇండియా బోర్డు ప్రెసిడెంట్ ఎలెవన్ జట్టు, జింబాబ్వే జట్ల మధ్య మరో మ్యాచ్ జరిగింది. వీటన్నింటి కంటే వన్డే ఇంటర్నేషనల్‌తో స్టేడియం ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, కృష్ణాజిల్లా క్రికెట్ అసోసియేషన్‌లు సంయుక్తంగా ఈ మ్యాచ్‌కు ఏర్పాట్లు చేశాయి. ముఖ్యంగా రు.14 లక్షల వ్యయంతో నిర్మించిన 100 అడుగుల బ్యాట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కెడిసిఏ గౌరవాధ్యక్షులుగా ఉన్న నగరపోలీస్ కమిషనర్ మ్యాచ్ నిర్వహణలో ప్రధాన పాత్ర వహించారు. టిక్కెట్ల వ్యవహారం నుండి స్టాల్స్ వేలం వరకు అన్నింటినీ దగ్గర ఉండి నిర్వహించడం విశేషం.

స్టేడియం ప్రధాన ద్వారం ఉన్న బందరురోడ్డులో రు.32 లక్షల వ్యయంతో డివైడర్లు ఏర్పాటు చేసి సెంట్రల్ లైటింగ్ పెట్టారు. విద్యుత్ స్థంభాలకు ఇండియా, వెస్టిండీస్ జెండాలను తగిలించారు. నగరంలో పండుగ వాతావరణం నెలకొంది. మ్యాచ్ జరుగుతున్న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం విద్యుత్ కాంతులతో ధగధగలాడింది. 1600 మంది పోలీసులతో స్టేడియం లోపల, బయట భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కొన్ని గ్యాలరీలకు క్లోజ్‌డ్ సర్క్యూట్ కెమెరాలను ఏర్పాటు చేశారు. మ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చే ప్రేక్షకుల కోసం మొత్తం 14 ప్రవేశ ద్వారాలను నిర్మించారు. స్టేడియంలోపలికి వెళ్లే అన్ని ద్వారాల వద్ద మెటల్ డిటెక్టర్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేక డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌లతో స్టేడియంను తనిఖీ చేశారు. ప్రేక్షకులు ఎటువంటి తినుబండారాలు, ఆఖరికి మంచినీళ్ల బాటిళ్ళు కూడా తీసుకురాకుండా నిషేధాజ్ఞలు జారీ చేశారు. సిగరెట్ బాక్స్‌లు, లైటర్లు, జెండా కర్రలతో ప్రేక్షకులను అనుమతించలేదు. మ్యాచ్ జరిగే స్టేడియం ఉన్న బందరు రోడ్డుతో పాటు స్టేడియం చుట్టూ ఉన్న రోడ్లన్నింటిని పోలీసులు తమ ఆధీనంలో ఉంచుకుని మ్యాచ్ ప్రారంభం అయిన దగ్గర నుండి ముగిసే వరకు ఎవ్వరినీ లోపలికి, బయటకు అనుమతించలేదు. అనుమానితులను చెక్ చేసేందుకు డిటెక్టర్లతో మొబైల్ పార్టీని కూడా ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే కాక ఇతర రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో మ్యాచ్ రోజు నగరంలోని హోటల్స్ అన్నీ నిండిపోయాయి.

భారీగా బ్లాక్, నకిలీ టిక్కెట్ల విక్రయాలు.

మ్యాచ్ టిక్కెట్ల విక్రయాల విషయంలో విమర్శలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా కెడిసిఏ భారీ మొత్తంలో టిక్కెట్లను దాచిపెట్టి బ్లాక్‌లో విక్రయించిందని క్రీడాభిమానులు ఆరోపిస్తున్నారు. అంతేకాక కెడిసిఏ లోకల్ మీడియా కోసం 200 టిక్కెట్లను రిజర్వు చేసి కేవలం రెండు ప్రధాన పత్రికలకు 40 టిక్కెట్లు పంపిణీ చేసి మిగతావి బ్లాక్ మార్కెట్‌కు తరలించినట్లు తెలిసింది. ఈ విషయంపై ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్, పోలీస్ కమిషనర్ పెదవి విప్పడం లేదు. మ్యాచ్ రోజు పోలీసుల కుటుంబాలు ఎక్కువ మంది ఎటువంటి పాస్‌లు, టిక్కెట్లు లేకుండా స్టేడియంలో సీట్లు ఆక్రమించడంతో డబ్బు పెట్టి కొనుగోలు చేసిన ప్రేక్షకులకు సీట్లు కరువయ్యాయి. నకిలీ టిక్కెట్ల విక్రయాలు కూడా జోరుగా సాగాయి. ఇతర రాష్ట్రాలనుండి వచ్చి నగరంలో మకాం వేసి టిక్కెట్లు విక్రయించిన 11 మందిని నగర పోలీసులు అరెస్ట్ చేశారు.

కనీస సౌకర్యాల ఏర్పాట్లలో వైఫల్యం

వన్డే మ్యాచ్ జరుగుతున్న గ్రౌండ్‌లో వాటర్ బాటిళ్లు నిషేధించిన నిర్వాహకులు మంచినీళ్ళ ప్యాకెట్లు సరఫరా చేస్తామని చెప్పారు. అయితే కేవలం పోలీసులకు మాత్రమే మంచినీళ్ల ప్యాకెట్లు ఇచ్చి మ్యాచ్‌ను వీక్షించడానికి వచ్చిన ప్రేక్షకులకు మొండిచెయ్యి చూపించారు. తినుబండారాల ధరలు ఆకాశాన్ని తాకాయి. 200 ఎంఎల్ పెప్సీ గ్లాస్ 15 రూపాయలకు అమ్మారు. విజయడైరీ, బ్రిటానియా కంపెనీ ఉత్పత్తులు మినహాయించి మిగిలిన తినుబండారాలు ఎంఆర్‌పి రేట్లకు 100శాతం అదనంగా అమ్మారు. లంచ్ ప్యాకెట్ 100 రూపాయలకు అమ్మారు. ఇంత జరుగుతున్నా అధికారులు కళ్లు అప్పగించి చూసారే కాని ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

మీడియాపై మితిమీరిన ఆంక్షలు

మీడియా విషయంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అతిగా వ్యవహరించి విమర్శలకు గురైంది. మ్యాచ్ కవరేజ్‌కు వచ్చిన రిపోర్టర్లపై ఆంక్షలు విధించారు. కేవలం ప్రెస్ గ్యాలరీలో మాత్రమే ఉండాలని, స్టేడియంలోపల గాని, బయటగాని ఎటువంటి సంఘటనలు జరిగినా బయటకు రావడానికి లేదా స్టేడియం లోపల తిరగడానికి అనుమతించలేదు. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ గుర్తింపు ఇచ్చిన పలు చిన్న పత్రికల జర్నలిస్ట్‌లను కూడా లోపలికి అనుమతించ లేదు. ★

కె.ఆనందగజపతిరావు

ధ్రువపత్రం

"సారీ సర్! మీ ఎకౌంటులో ఈ నెల జమ పడలేదు చెప్పాడు పాలకొండ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా క్యాషియర్. "ఆఁ! ఏమిటీ ఈ నెల నా పెన్షన్ డబ్బులు జమకావటం లేదా? కారణం ఏమిటి సార్?" అడిగాడు రామం మాష్టారు కంపిత స్వరంతో.

ఆరు మాసాల క్రితం మాష్టారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పని చేస్తూ రిటైరయ్యారు. మూడు నెలల క్రితమే అతనికి రావలసిన బెనిఫిట్లన్నీ అందాయి. అంతా కలిసి నాలుగు పక్కన ఐదు సున్నాల సంఖ్యే అయినా అతని పాస్‌బుక్ బాలెన్స్ మూడు వందల లోపే. అంతా హారతి కర్పూరమే అయింది.

చిన్న కూతురు సుశీలను డెళివరీకి తీసుకొని రావలసి ఉంది. సీమంతం వగైరా ఖర్చులకు కనీసం ఎనిమిది వేలన్నా అవసరం రావచ్చు. అంత డబ్బు తన దగ్గర లేదు. ముగ్గురు కొడుకులూ మూడు ప్రదేశాలలో ఉన్నత ఉద్యోగాలే చేస్తున్నారు. ఎవరినడిగినా సంతోషంగానే ఇవ్వగలరు. ఇస్తారు కూడా. తనకే అభిమానం అడ్డువస్తున్నది. తన దగ్గర ఉన్న దానికి పెన్షన్ పైకం కలిపితే వియ్యాల వారి దగ్గర మర్యాద దక్కవచ్చు. కానీ ఇదేమిటి? ఈ క్యాషియరు తన ఎకౌంటులో జమ పడలేదంటున్నాడు. కారణం ఏమై వుంటుందబ్బా అతని మదిని ఆలోచనల అలలు అల్లకల్లోల పరుస్తున్నాయి.

"లేదు సార్! ఎన్నిసార్లు చూసినా ఇంతే సంగతులు" చెప్పాడు క్యాషియర్ చిద్విలాసంగా చిరునవ్వుచిందిస్తూ. "కారణం ఏమిటి సర్" ముఖానికి ముసురుకున్న స్వేదబిందువులను చేతి రుమాలుతో ముదుచుకుంటూ అడిగారు రామం మాష్టారు. "నాకేం తెలుసు? జిల్లా ట్రెజరీకి వెళ్ళండి. విషయం తెలుస్తుంది." అని చెప్పి ఇంకా సీటులోనే వుంటే అతని ప్రశ్నల వర్షానికి తట్టుకొనే శక్తి తనకు లేదన్నట్టు తన సీటులో నుండి లేచాడు క్యాషియర్.

చల్లని పిల్ల వాయువులు వీస్తున్నాయి. అక్కడక్కడ ఆకసం మబ్బులతో నిండి ఉంది. వాతావరణం ఆహ్లాదకరంగా ఉంది. అయినా రామం వడలంతా స్వేదబిందువులు అలముకున్నాయి. శరీరం చిన్నగా కంపిస్తున్నది. హృదయ స్పందన వేగం పుంజుకుంటోంది. అసలే హైబీపీ పీడితుడు. ఆయాసం అధికం కాసాగింది. వెంటనే అతను చెంతనున్న పాన్‌షాపుకు వెళ్ళి రెండు వాటర్ పాకెట్లు తీసుకున్నాడు. ముఖం మీద కొంత వాటరు చల్లుకున్నాడు. తరువాత మిగిలిన నీటినంతటినీ ఆబగా తాగేశాడు. ఐదు నిమిషాలనంతరం కొంతసేదతీరాడు. విషయం ఏమిటో తెలుసుకోవడానికి వెంటనే శ్రీకాకుళం వెళ్ళడానికి నిర్ణయించుకున్నాడు.

కాంప్లెక్స్ వైపు నడుస్తున్న రామం మాష్టారిని అప్రయత్నంగానే కాళ్ళు రోడ్డువైపుకు తీసుకొని వెళ్ళాయి. రోడ్డు పక్కగా అతను మెల్లగా కూర్చున్నాడు లఘుశంక తీర్చుకునేందుకు. ఇంతలో శ్రీకాకుళం వెళ్తున్న ఎక్స్‌ప్రెస్ బస్సు మెల్లగా రాసాగింది. దానిని తిలకించిన మాష్టారు అవసరం తీరకుండానే లేచి ఆదరాబాదరా పరుగెత్తసాగారు "ఆపాలి.. ఆపాలి" అంటూ

అతను ధరించిన ఫాంటునైనా సరిగా సర్దుకొనకుండా పరుగెడుతున్న మాష్టారిని తిలకించిన జనసందోహం కిలకిలా నవ్వసాగారు. "తాతగారిని తరుణులు తరుముతున్నారురా" అని. గంట తరువాత శ్రీకాకుళం ఆర్టీసి కాంప్లెక్స్‌లో అడుగు పెట్టిన మాష్టారికి "నమనకారం. ఊరక రారు మహానుభావులు, అర్ధాంతరంగా తమ రాకకు కారణంబేమి మిత్రమా?" అన్న పలుకులు ములుకుల్లా, కర్ణకఠోరంగా వినిపించాయి.

'పిల్లికి చలగాటం ఎలుకకు ప్రాణసంకటమ'ంటే ఇదే కాబోలునని ముఖం చిట్లించి వెనుతిరిగిన మాష్టారికి కనిపించిన దృశ్యం ఆశ్చర్యాంబుధిలో ముంచివేసింది. ముకుళిత హస్తాలతో చిరునవ్వులు చిందిస్తూ చిన్న నాటి స్నేహితుడు సుందరం!

'ఒకే కంచం, ఒకే మంచం' అన్న చందంగా ఇరువురూ ఒకే చోట పెరిగి పెద్దవారయ్యారు. తరువాత ఉద్యోగ రీత్యా విడిపోయి



రిటైరయ్యాక శ్రీకాకుళంలో స్థిరపడ్డాడు సుందరం.

"నువ్వా సుందరం! ఏమిటి సంగతులు? అందరూ కుశలమే కదా" అడిగారు రామం, సుందరం హస్తాలను మృదువుగా స్పృశిస్తూ

"ఉద్యోగ విరమణానంతరం ఇచటనే నివసించుచుంటిని సకలమూ కుశలమే కదా? ఇటకు నీరాకకు కారణంబేమి? నీ పుత్రరత్నాలు ఏమి చేయుచుంటిరి?"

"ఆవరా నీ నాటకీయం నట్టేట ముంచినట్టే ఉంది. నీలాంటి వారుండబట్టే తెలుగునాట తెలుగుభాషకు తెగులు పట్టింది. మహాభారతం, రామాయణం, భాగవతం వంటి ప్రాచీన గ్రంథాలు, పురాణేతిహాస కావ్యాల గురించి ఈనాటి యువతకు ఏం తెలుసు? కనీసం ప్రాచీన కవుల గురించిన అవగాహన ఎవరికైనా ఉందా? పాఠశాలల్లో విద్యాబోధనలో మాతృభాషకు సరైన గుర్తింపు ఉందా? మమ్మీ, డాడీ సంస్కృతి మోజులో తెలుగుభాషను విస్మరించడం ఎంతవరకు సమంజసం?

ప్రభుత్వం తెలుగు భాషను అభివృద్ధిపరచుటకు తగిన కృషి చేస్తామంటున్నది. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు విధిగా జరపాలని శాసిస్తున్నది. కాని అవి ఎంతవరకు అమలు జరుగుతున్నదీ అందరికీ తెలుసు.

అధికార భాషా సంఘం అధ్యక్షుని పదవీ కాలం ముగిసిన తరువాత సదరు సంఘం అడ్రసే లేదు.

నాకు తెలిసినంత వరకు 'దేశభాషలందు తెలుగు లెస్స' అని విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీకృష్ణదేవరాయులు వర్ణించినట్లు గుర్తు. కానీ ఈమధ్య ఒక తెలుగు దినపత్రికలో "దేశభాషలందు

తెలుగు లెస్స" అని కవి సార్వభౌముడు శ్రీనాథుడు అభివర్ణిస్తే దానికి ఎనలేని ప్రాచుర్యాన్ని కల్పించిన వాడు శ్రీకృష్ణదేవరాయలు" అని ప్రచురించింది.

ఇది చదివిన తరువాత 'ఏదినిజం?' అన్న ప్రశ్నకు సరైన సమాధానం ఇంతవరకు లభించనేలేదు. ఏది ఏమైనా ఆంగ్లభాష ఆవశ్యకతను కాదనలేము కాని మాతృభాషను విస్మరించడం ఎంతవరకు సమంజసం?

"ఏది ఏమైనా తేనెలొలుకు తెలుగుకు వెలుగు వచ్చే సూచనలు కనుచూపు మేరలో కనిపించటం లేదు" చెప్పాడు రామం ఆవేదనగా.

"అలసిపోయావురా అలా వెళ్ళి కాస్త అల్పాహారం తీసికొందాం. తరువాత నేను మరికొంతనుడివెదను" అని రామం మాష్టారి చేతిని పట్టుకొని కాంప్లెక్స్‌లోని క్యాంటీను వైపు తీసుకొని పోయాడు సుందరం.

క్యాంటీన్‌లో ఇరువురూ ఒక టేబులు ముందు కూర్చొని రెండు కాఫీలకు ఆర్డరిచ్చాడు సుందరం.

"ఇంతకీ నువ్వు వచ్చిన విశేషం చెప్పావు కాదు" అడిగాడు సుందరం.

"శుభవార్త! అదేమిటంటే... ఈ నెల నా పెన్షన్ అందలేదు. కారణం తెలుసుకుందామని డి.టి.ఓ. ఆఫీసుకు బయలుదేరాను. ఇక్కడ నువ్వు కనిపించావు" చెప్పాడు రామం. అతని వదనంలో అదే చిరునవ్వు.

"ఇది శుభవార్తా?" ముఖం చిట్లిస్తూ ప్రశ్నించాడు సుందరం. "కాక? అంతా మనమంచికే అనుకున్నప్పుడు అన్నీ శుభవార్తలే కదా" చెప్పాడు రామం.

"సరే నీ ఆర్థిక పరిస్థితి నాకు తెలుసు కదా. ఇప్పుడు అదనపు ఖర్చులేమైనా ఉంటే నేను సర్దుతానులే. వెనుకనుండి నాకు తిరిగి ఇచ్చేద్దువు గానిలే" చెప్పాడు సుందరం ఓదార్పుగా.

సర్వరు రెండు కాఫీ తెచ్చి టేబుల్‌పై ఉంచి వెళ్ళాడు. ఇరువురు కాఫీ సిప్ చేస్తున్నారు.

"మనం కలిసి చాలాకాలమయింది కదూ. ఇంతవరకు నేనేదో నాకు తెలిసీ తెలియని విషయాలను వాగేను. మనకు అంటే రిటైర్డ్ ఉద్యోగులకు ఉపయోగపడే విషయాలు చెప్పరా" అడిగాడు రామం సుందరం వైపు క్రీగంట చూస్తూ.

"ఏమున్నాయి? ప్రస్తుతం ప్రభుత్వం తమ పార్టీ ప్రతిష్టను పెంపొందించుటకు అనేకమైన పథకాలను ప్రవేశ పెడుతున్నది. అవి ఎంత విజయవంతమైనదీ అందరికీ తెలిసినదే కదా. ఇంకా నీకు సులభంగా అర్థమగుటకు ఉదాహరణలిస్తారు. 'పనికి ఆహారం పథకం', 'వెలుగు, దీపం' పథకాలు ఎంత చక్కగా అమలు అవుతున్నదీ అందరికీ తెలిసినదే కదా.

కంటితుడుపు కోసం రిటైర్డ్ ఉద్యోగులకు కూడా అనేక సౌకర్యాలను కల్పిస్తున్నామని వేదికలెక్కి ఉపన్యసిస్తున్నారు మన నాయకులు. కాని అవి ఎంతవరకు అమలు అవుతున్నదీ అంటే ఎవరూ సరైన సమాధానం ఇవ్వలేరు. ఉచిత వైద్య సౌకర్యం అటువంటిదే.

రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం ఇంటి అద్దె అలవెన్సును ఇవ్వనే లేదు. వార్థక్యంలో పిల్లల ఆదరణకు నోచుకోక వంటరి జీవితాన్ని అనుభవిస్తున్న నిర్భాగ్యులు ఎందరు లేరు? పుండుమీద కారం చల్లినట్లు ఇప్పుడు ప్రభుత్వోద్యోగులతో పాటు ఇస్తున్న కరువు భత్యాన్ని కూడా రద్దు చేసింది మన బాబు ప్రభుత్వం.

కీ.శే. రామారావుగారి అడుగుజాడల్లో నడున్నా ప్రజలకు సువరిపాలనను అందిస్తున్నామంటున్న గౌరవనీయులైన చంద్రబాబునాయుడుగారు రిటైర్డ్ ఉద్యోగులకు ఇస్తున్న కరువు భత్యాన్ని రద్దు చేశారు. దీనిని మరల ఎవరు పునరుద్ధరిస్తారో వేచి చూడాలి" చెప్పాడు సుందరం.

"సరే పద పోదాం. చాలా టైమ్ అయింది. ఇంకా అక్కడ నాకు సరైన సమాధానం లభిస్తుందో లేదో" రామం మాష్టారు చెప్పాడు.

"ప్రయత్నించు. కాకపోతే ఏదో చేద్దాం" అని చెప్పి ఇరువురు మిత్రులూ విడిపోయారు.

జిల్లా కలెక్టర్ ఆఫీసుకు తూర్పు వైపు ట్రెజరీ ఆఫీసు. ఆఫీసరుగారు సీటులో లేరు. గేటు వద్ద అటెండర్ గారు ఒక స్టూలుపై ఆశీనులై ఉన్నారు. రామం మాష్టారిని చూచిన గుర్తు లేదు. అపరిచితుడైన రామం మాష్టారిని చూడగానే అతనికి విషయం అర్థమై ఉంటుంది.

"రండి సార్ రండి టీ తీసుకుందాం పదండి" అన్నాడు పలకరింపుగా అని చనువుగా అతని చేతిని పుచ్చుకొని క్యాంటీన్ వైపు తీసుకొనిపోయాడు. అరగంట తరువాత రామం మాష్టారు బిల్లు చెల్లించారు. ఇరువురూ ఆఫీసు వైపు నడుస్తున్నారు.

"ఏమిటి విశేషం సార్" అడిగాడు అటెండరు గారు.

"ఈ నెల నా పెన్షన్ జమ పడలేదు. కారణం తెలుసుకుందామని" చెప్పారు రామం.

"ఆ విషయం గురించి ఇక్కడికెందుకు వచ్చారు సార్? పెన్షన్స్ సబ్ ట్రజరీ చూస్తున్నది సర్. మీరు అక్కడకు వెళ్ళండి. విషయం తెలుస్తుంది" చెప్పాడు అటెండర్. "బ్యాంకు క్యాషియర్ ఇక్కడకు రమ్మంటే ఇతను అక్కడకు వెళ్ళమంటున్నాడు. ఏది నిజం? అసలు విషయం ఎలా తెలుస్తుంది?" తనలో తనే సణుక్కుంటూ వెనుతిరిగాడు రామం.

❋ ❋ ❋ ❋

పనుల ఒత్తిడి వలన సరైన తీరిక లేక కొన్నాళ్ళు, ఆరోగ్యం బాగా లేక మరికొన్ని దినాలు ఎక్కడకూ వెళ్ళేందుకు కుదరలేదు. పరిస్థితులు ప్రయాణానికి అనుకూలంగా మారేసరికి మరో ఇరవై దినాలు గడిచాయి రామం మాష్టారికి.

అతను (రామం మాష్టారు) సబ్‌ట్రెజరీ ఆఫీసులో అడిగిదేసరికి సమయం మధ్యాహ్నం 12 గంటలయింది.

అతికష్టం మీద లోన ప్రవేశించి సంబంధిత ఆఫీసర్‌ను కలిసి విషయం విన్నవించాడు రామం.

ఆఫీసరుగారు సావధానంగా విని చెప్పారు.

"మీరు ఏ లోకంలో ఉన్నారు సార్? పెన్షన్ రికార్డు రీసెంట్ ఆర్డర్స్ ప్రకారం జిల్లా ట్రెజరీకి పంపింది పది రోజుల క్రితమే. బెటర్ టు గోటు టి.డి.ఓ. శ్రీకాకుళం."

కథ మళ్ళీ మొదటికొచ్చిందని ఈసురోమంటూ శ్రీకాకుళం బస్సు ఎక్కాడు రామం మాష్టారు.

❋ ❋ ❋ ❋

సుందరం ఇంటికి రామం మాష్టారు చేరుకునే సరికి డ్రాయింగ్ రూంలో ఈజీ ఛైర్‌లో కూర్చొని ఆనాటి దినపత్రిక చూస్తున్నాడు సుందరం.

"ఏమిటీ ఇంకా నీ సమస్య పరిష్కరింపబడలేదా?" కుశల ప్రశ్నలనంతరం సుందరం అడిగాడు. రామం మాష్టారు జరిగిన కథను విశదపరచి, "నువ్వు కూడా నాతో రాకూడదూ. నీకు పరిచితులు ఎవరైనా ఉంటే మన సమస్య సులభంగా పరిష్కరించబడుతుంది కదా" చెప్పాడు రామం వేడుకోలుగా.

సుందరం చిరునవ్వు నవ్వి "శారదా ఎవరొచ్చారో చూడు" అన్నాడు. శారదమ్మ అతని ఆదర్శ అర్ధాంగి.

శారదమ్మ గేటు దగ్గరకు వచ్చి తొంగి చూచి "అందరూ బాగున్నారా అన్నయ్యగారూ?" అంది పైట చెంగుతో చేతులు తుడుచుకుంటూ

"కుశల ప్రశ్నలు తరువాత కానీ ముందు శివకృష్ణ ఆఫీసులో ఉన్నాడో లేదో ఫోను చేసి కనుక్కో" అన్నాడు సుందరం శారదమ్మతో

"క్షణం తరువాత శారదమ్మ వచ్చి 'ఉన్నాడండీ! రావాలనుంటే తొందరగా రమ్మన్నాడు" అంది. విషయం విన్నవెంటనే "త్వరత్వరగా లేచి వెంటనే బయలుదేరు సుందరం" చెప్పాడు రామం ప్రాధేయపడుతున్నట్టుగా.

ఇద్దరు మిత్రులు ఆటోలో బయలుదేరారు జిల్లా ట్రెజరీ ఆఫీసుకు

❋ ❋ ❋ ❋

శ్రీకాకుళం వీధుల వెంట ఆటోపరుగులు తీస్తోంది. మధ్యాహ్న సమయం సూర్యకిరణాలు తీక్షణంగానే ఉన్నా చల్లని గాలులు వీస్తుండటంతో వాతావరణం ఆహ్లాదకరంగానే ఉంది.

చిన్న బజారు దాటేక చందనా క్లాత్ షోరూం ఎదురు సందు నుండి పాతబస్టాండు దాటి జిల్లా పరిషత్ పక్క నుండి కలెక్టర్ ఆఫీసు వైపు పోతోంది ఆటో. కలెక్టర్ ఆఫీసు పక్కనే ఉంది జిల్లా ట్రెజరీ ఆఫీసు.

"ఒరే రామం! అహరహం దరహాసంతో దోబూచులాడే నీ ముఖారవిందంలో విషాద రేఖలు పొడచూపుతున్నవి. తినబోతూ రుచి చూచుటకు ప్రయత్నించుటెందులకు? ఆందోళన విడువుము. నీ సమస్య త్వరలోనే పరిష్కరింపబడగలదు" అన్నాడు సుందరం అనునయంగా.

"ఈ సమయంలో కూడా వీడి ధోరణి వీడదే"ననుకుంటూ చేతి రుమాలుతో ముఖానికి అలముకున్న స్వేదబిందువులను తుడుచుకున్నాడు రామం.

❋ ❋ ❋ ❋

రామం, సుందరం ఆఫీసులో

(మిగతా 23వ పేజీలో)

'హిందుత్వ' ప్రయోగశాలగా మారిన గుజరాత్

ఫిబ్రవరి 7, 2002 నుండి గుజరాత్ లో జరిగిన మతహింస దేశ విదేశాల్లోని ఆలోచనా పరులను దిగ్భ్రాంతికి గురి చేసింది. లౌకికత్వం స్థానంలో హిందూ జాతీయవాదం విస్తరిస్తున్న విషయాన్ని గుర్తించక తప్పని పరిస్థితి ఏర్పడింది. గుజరాత్ ముస్లిమ్‌లకు వ్యతిరేకంగా జరుగుతున్న మతహింసకూ, దేశంలో పెరుగుతున్న హిందూ జాతీయ వాదానికి విడదీయరాని సంబంధం ఉంది. హిందూ జాతీయవాదం విస్తరణ, మైనారిటీలపైన జరిగిన దాడులూ, వాటి స్వభావాన్ని ఈ చిరుపొత్తం బట్టబయలు చేస్తుంది.



మిమ్మల్ని రక్షించడానికి మాకు ఆవేశాల్లేవు
రచన : స్మితా నరూలా
తెలుగు అనువాదం : కలేకూరి ప్రసాద్,
ప్రచురణ, ప్రతులకు : దళిత మీడియా అండ్ కమ్యూనికేషన్స్, హైద్రాబాద్-80. అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలు.

ఈ దశాబ్దంలో జరిగిన మత ఘర్షణల్లోకెల్లా అత్యంత భయానకమైన రక్తపాతంతో కూడిన హింసాకాండ ఇది. గోద్రా సంఘటన కంటే ముందే ప్రణాళికా బద్ధంగా రూపొందిన దాడి ఇది. ఈ దాడుల్లో అధిక శాతం పోలీసులు దుండగులకు సహకరించారు. గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం పూర్తి సహకారంతో రూపొందిన దాడి ఇది. హిందూ జాతీయవాద సంస్థలు మత ఉద్రిక్తతలను పెంచి పోషించి ఆ పరిస్థితిని ఉపయోగించుకొని, బి.జె.పి. పాలనను కొనసాగించడం కోసం జరిగిన ప్రయత్నంలో భాగమే ముస్లింలపై జరిగిన దాడి. ఈ దాడుల నుండి రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం నిర్లిప్తంగా ఉండటమే కాకుండా, పునరావాస కార్యకలాపాలకు సంబంధించి కూడా వివక్షను ప్రదర్శించటం అమానుషం. గోద్రా సంఘటనను, ఆ తర్వాత జరిగిన హింసాకాండకు సంబంధించిన వివరాలను, గుజరాత్ ప్రభుత్వ రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన అనేక అంశాలను వివరంగా పరిశోధించి స్మితా నరూలా రూపొందించిన ఈ నివేదికను కలేకూరి ప్రసాద్ తెలుగులో అనువదించారు.

లౌకికతత్వాన్ని దెబ్బతీసి, మత విశ్వాసాల్ని రెచ్చగొట్టి దేశాన్ని అల్లకల్లోలానికి గురి చేసే మతతత్వవాదాన్ని ప్రతి ఒక్క పౌరుడూ ఖండించాల్సిన అవసరాన్ని ఈ పుస్తకం గుర్తుకు తెస్తుంది.

- కె.పి.అశోక్‌కుమార్

సవరణ

గత వారం ప్రచురించిన 'మతం చేసే గాయాలపై ఎక్స్‌రే రిపోర్టు'లో విరసంకు బదులు అరసం ప్రచురణగా వచ్చింది. పొరపాటుకు చింతిస్తున్నాం .

స్వీకారం

గత 15 ఏళ్ళుగా భువన్ వివిధ పత్రికలకు గీసిన కార్టూన్‌లను సేకరించి సంకలనంగా ముద్రించారు. ప్రకృతి ప్రత్యేకంగా నవ్వు అనే అనుభవాన్ని మనిషికి మాత్రమే అందించింది. అందుకే నవ్వే ఛాన్స్ ఒక్క మనిషికే అనడంలో అతిశయోక్తి లేదు. నవ్వడం మనసుకి టానిక్ లాంటిది.

భువన్ నవ్వులు
(కార్టూన్ సంకలనం)
వెల : రూ. 15/-;
ప్రతులకు : కళాసాగర్, జనరల్ సెక్రటరీ, ఆస్కా, 21-11/1-1, మధురానగర్, విజయవాడ-11; విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు

అబ్ కే ఆయా నహీ కబీరా
రచన : ప్రేమ కృష్ణ వర్మ,
వెల : రూ. 100/-;
ప్రతులకు : అంతరీయ ప్రకాశన్, 49, వివేక్‌నగర్, స్టేషన్ రోడ్, జయపూర్, రాజస్తాన్

ఈ సంపుటిలో 54 కవితలున్నాయి. సాధారణంగా కవి తాను మెచ్చిన శీర్షిక పేరును పుస్తకానికి ఉంచుతారు. అయితే ఈ కవితా సంపుటి పేరు మార్పు. కవి సమాజంలో మార్పును కోరుకుంటూ ఈ గ్రంథానికి ఆ పేరు పెట్టారు.

మార్పు (కవితా సంకలనం)
రచన : ఈగ హనుమాన్;
వెల : రూ. 15/-;
ప్రతులకు : విశాలాంధ్ర బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు; ఈగ హనుమాన్, ఎపిజెన్‌కో, క్వార్టర్ నెం. ఇ-52, బి-కాలనీ, కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్, పాల్వంచ.

సమస్యను పరిష్కరిస్తే సరిపోతుందని సుప్రీంకోర్టు ఆ ఒక్క అంశంపైననే న్యాయవాదుల వాదోపవాదాలు విన్నది.

ఇరుపక్షాల న్యాయవాదులు అనేక పాత సుప్రీంకోర్టు తీర్పులను ఉదహరిస్తూ వాదించారు. మొత్తం కేసు ఫైలును జడ్జీలు పరిశీలించారు. కింది కోర్టు ముందు యాజమాన్యం, కార్మికుడు సమర్పించిన సాక్ష్యాధారాలను చూశారు. 1980 నుంచి కార్మికుడు హిందుస్తాన్ మోటార్స్‌లో పని చేయలేదు. కాని అతడు మరోచోట పనిచేసి జీతం పొంది ఉండవచ్చు. అంతేకాక తనకు మొత్తం కాలానికి జీతం చెల్లించాలని కార్మికుడు సైతం కింది కోర్టులో అడగలేదు. మరోచోట ఉద్యోగం చేశాడా? లేదా? అన్న ప్రశ్నలకు జవాబుగా తగిన సాక్ష్యాన్ని ఎవరూ ప్రవేశ పెట్టలేదు. ఈకేసు చాలా కాలం నుంచి వివిధ కోర్టుల్లో నడుస్తున్న విషయాన్ని జడ్జీలు గమనించారు. మళ్ళీ విచారణ కోసం ఈ కేసును లేబర్ కోర్టుకు పంపించే బదులు 50 శాతం మేరకు వెనుకటి జీతం లెక్కించి ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. 22 ఏళ్ళ తర్వాత, క్షణికావేశంలో మొదలైన ఈ వివాదం ముగిసింది. ★

ధృవపత్రం

(19వ పేజీ తరువాయి)

అడుగిడేసరికి శివకృష్ణ తన సీట్లో కూర్చుని పక్క అసిస్టెంట్‌తో కబుర్లు చెబుతున్నాడు.

శివకృష్ణ సుందరం అన్న (సోదరుడు) కుమారుడు. సుందరానికి శివకృష్ణపై ఎనలేని అభిమానం.

"రండిబాబాయ్ ఏమిటి విషయం?" అడిగాడు శివకృష్ణ.

రామం మాష్టారి సమస్యను పూసగుచ్చినట్లు చెప్పాడు సుందరం.

"సరే నంబరు చెప్పండి చూస్తాను" అన్నాడు శివ. రామం మాష్టారు చెప్పారు.

"క్షణం ఆగండి బాబాయ్ చూస్తాను" అని చెప్పి లోనికెళ్ళాడు శివకృష్ణ.

❋ ❋ ❋ ❋

క్షణాలు యుగాల్లా గడుస్తున్నాయి. పైన సీలింగు ఫేన్ తిరుగుతున్నా రామం మాష్టారి వదనం స్వేదంతో నిండి పోయింది. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు అధికం కాసాగాయి. హృదయ స్పందన కూడా అధికం కాసాగింది.

రామం పరిస్థితిని సుందరం గమనించాడు.

"నువ్వు టెన్షన్ ఫీలవకు రామం! మనకు అంతా మంచే జరుగుతుంది. నీ సర్వీసులో నువ్వు అవినీతి పనులు ఏమీ చేయలేదు కదా. వృత్తి ధర్మానికి ప్రథమ స్థానాన్ని ఇచ్చే నీలాంటి ఉపాధ్యాయులంటే నాకెంతో గౌరవం తెలుసా?"

విశేషమేమంటే నీ సేవలను ప్రభుత్వం గుర్తించి జాతీయ స్థాయిలో కాకపోయినా కనీసం జిల్లా స్థాయిలోనైనా అవార్డును ప్రకటించ లేదు. శోచనీయం కదూ. ఇంతకన్నా విశేషం మరొకటుంది.

"నిబంధనలకు అనుగుణంగా జనాభా సేకరణ రికార్డు రాసినందుకు నీ ప్రతిభను గుర్తించి కేంద్ర ప్రభుత్వం మండల స్థాయిలో అవార్డుకు ఎంపిక చేసింది" చెప్పాడు సుందరం ఏదో పిచ్చాపాటి మాటల్లో నిమగ్నం చేయకపోతే నిజంగా పిచ్చోడయిపోతాడేమోనన్న భయంతో.

"సరే మీ శివ వస్తున్నాడు. ఏ వార్త వివరిస్తాడో" ఆతృత నిండిన స్వరంతో అన్నాడు రామం.

"టెన్షన్ పడి మనసు పాడు చేసుకోవద్దు అన్నాను కదా" కసురుకున్నాడు సుందరం.

"చెప్పతగ్గ విశేషం ఏమీ లేదు బాబాయ్. కానీ నాదో చిన్న డవుట్. వీరిపేరు రామం అన్నారు కదా. నిజంగా వీరు వారేనా? ఇది నా సందేహం మాత్రమే" అడిగాడు శివ చిరునవ్వు చిందిస్తూ.

"వీడు వీడు కాదన్న సందేహం నీకెందుకు

కలిగింది? వాడి 'డూప్' అనుకుంటున్నావా?" ముఖం చిట్లిస్తూ ప్రశ్నించాడు సుందరం.

"ఏమో నాకేం తెలుసు?" అన్నాడు శివ, రామం మాష్టారిని ఆపాద మస్తకం పరిశీలిస్తూ.

"సరే అసలు విషయమేమిటంటే

మీరు గత నవంబర్‌లో లైఫ్ సర్టిఫికెట్‌ను మీ బ్యాంకుకు అందచేశారా?" అడిగాడు శివ.

"అదేమిటి? ఆ విషయం నాకు తెలియదే" చెప్పాడు రామం విస్మయంగా.

"అదీ విషయం. ఈ సంవత్సరం నవంబర్‌లో లైఫ్ సర్టిఫికెట్ మీ బ్యాంకుకు అందచేయనందున మీ పెన్షన్ ఆపడం జరిగింది. సదరు సర్టిఫికెట్‌ను ఇచ్చిన తదుపరి నెలలో మీకు అంతవరకు రావలసిన మొత్తం పైకం ఇవ్వబడుతుంది" చెప్పాడు శివ.

"ఇంతకీ 'లైఫ్ సర్టిఫికెట్' అంటే ఏమిటి సర్" అడిగాడు రామం మాష్టారు.

ప్రతి సంవత్సరం రిటైర్డ్ ఉద్యోగులు జీవించి వున్నట్లు బాధ్యత గల ప్రభుత్వ ఉన్నతాధికారిచే జారీ చేయబడిన "ధృవపత్రం" అదే అనగ్జర్-4ను సంబంధిత బ్యాంక్ అధికారికి ఇవ్వవలసి ఉంటుంది. దానినే లైఫ్ సర్టిఫికెట్ అంటారు. ఇది మీకు తెలియదా? అడిగాడు శివ.

"నాకు తెలియదండీ. ఈ మధ్యనే రిటైరయ్యాను కదా" రామం "నాన్ ఎంప్లాయిమెంట్ సర్టిఫికెట్‌ను కోరడంలో అర్థం వుంది గానీ ఈ లైఫ్ సర్టిఫికెట్‌ను కోరడం ఎంతవరకు సమంజసం?" అడిగాడు సుందరం అతని స్వరంలో అసహనం ప్రస్ఫుటమవుతోంది.

"అయితే ఇప్పుడు మీ ఎదురుగా నిలబడిన నేను విగత జీవినా?" మాష్టారు అడిగారు ఆవేదనగా.

"మీరు మరణించినట్లు పరిగణించలేము. కాని జీవించి ఉన్నట్లు కూడా చెప్పలేము కదా. సర్టిఫికెట్ లేదు కాబట్టి" అన్నాడు శివ. "అదేమిటి? అర్థం లేని సమాధానం" రామం మాష్టారు అడిగారు చిన్నగా నవ్వుతూ. ఆ నవ్వులో జీవం లేదు.

"ఈ నిబంధన సర్వీసులో ఉన్న ఉద్యోగులకు వర్తించదా?" ఒక్క క్షణం ఆగి రుమాలుతో ముఖం తుడుచుకుంటూ అడిగాడు మాష్టారు మళ్ళీ.

"అర్థంలేని మీ ప్రశ్నలకు సమాధానం నేను చెప్పలేను" అన్నాడు శివ అసహనంగా.

"రామం! శివ ఏం చేస్తాడు? ప్రభుత్వ ఉత్తర్వులు అలా శాసిస్తున్నాయి. నువ్వు వెంటనే సదరు సర్టిఫికెట్‌ను శివ-పర్సనల్ అడ్రస్‌కు పంపించు" అన్నాడు సుందరం.

"శివా! పెన్షనర్ల ఈతిబాధలు నీకు తెలియనివి కావు. వెంటనే వీడి పెన్షన్ ఫండ్స్ రిలీజ్ చేస్తావు కదూ" అడిగాడు సుందరం.

శివ అంగీకార సూచకంగా తల ఊపాడు చిరునవ్వు చిందిస్తూ.

"థాంక్స్ శివా! వస్తాం" అని చెప్పి రామంతో వెనుతిరిగి సుందరం అంతరంగంలో అనుకున్నాడు.

"శాస్త్రవిజ్ఞానం నానాటికీ అభివృద్ధి చెందుతున్న ఈ ఆధునిక యుగంలో ఇంతవరకు మానవుడు సాధించలేనిది ఒకటి ఉంది. అదే విగత జీవికి జీవం పోయడం. కానీ అదే మనిషిచే నిర్మింపబడిన ప్రభుత్వం సృష్టించిన ఈ "ధృవపత్రం" సజీవుడైన ఒక రిటైర్డ్ ఉద్యోగిని ఒక సంవత్సరం వరకు చంపనూ గలదు. లేదా గతించిన వానికి పునర్జన్మను ఈయగలదు. ఇది ప్రజాప్రభుత్వ ప్రతిభకు నిదర్శనం కాదా?"

★

శక్తి ఉన్నా... శంకితులేనా?

కొండబాబు

తెలుగునాట గొప్ప కథా రచయితల్లో ఒకరిగా పేర్గాంచినాయన రాసిన కథ సంక్షిప్త రూపం ఇది. 1996లో వచ్చిందీ కథ.

ఒక గుడిలో పూజారి ఉద్యోగానికి ఖాళీ ఉంది. దాని కోసం 'అర్చక' పరీక్షలు పాసైన ఒక దళిత యువకుడు ప్రధాన అర్చకుణ్ణి కలిశాడు. చూద్దాం లెమ్మన్నాడాయన.

ఆ తర్వాత అర్చక కుటుంబానికి చెందిన ఒక పేద యువకుడూ కలిశాడు. ప్రధాన అర్చకుడు ఇతనికీ మాట ఇచ్చాడు. ఒక రోజు ఇద్దరికీ మౌఖికపరీక్ష జరిపాడు. దళిత యువకుడి కంటే, పేద అర్చక యువకుడికే మంత్రోచ్చారణలో ధారాళత ఉంది. కాని దళిత యువకుడికి రిజర్వేషన్ ఉంది.

''కేవలం రిజర్వేషన్ ఉందనే పేరుతో నీకీ ఉద్యోగం ఇవ్వడం సరికాదు. నువ్వే ఆలోచించు... అతనికి వదిలెయ్ ఈ ఉద్యోగాన్ని" అని ప్రధాన అర్చకుడు దళిత యువకుడికి చెప్తాడు.

నాలుగు రోజులు పనిలోకి దిగితే తనకూ ఆ ధారాళత వస్తుందంటాడు అతగాడు.

ఈ నాలుగు రోజుల్లో జరిగే నష్టం ఆలోచించమంటాడు పెద్దాయన.

"మరి నాకు జరిగే నష్టం మాటేమిటి?" అని అడగడు అతడాడు. రచయిత గారు అడిగించరు. అందుకని మెుదిరుగుతాడు. 'మెరిట్‌ను పట్టించుకోండి. కనీసం పనిని, పనిలో ఫలితాన్నైనా పట్టించుకోండి' అని రచయితగారు కథలో సందేశమిస్తారు.

* * * *

ఈ కథలో లాగ సున్నితంగా ఉండదు బయట సమాజంలో. ఇంకా వికృతంగా ఉంటుంది. దళితులకు కళాశాలల్లో, కోర్సుల్లో సీట్లొచ్చినా, ఉద్యోగాలొచ్చినా వినబడే కామెంట్లు విచిత్రంగా ఉంటాయి.

"మా వాడికంటే వాడేం బాగా చదవడు అయితే రిజర్వేషన్‌లో కొట్టుకొచ్చాడు."

"అలాంటి వాళ్ళకు సీట్లు రావడం వల్లే మా వాడిలాంటి వాళ్ళకు అన్యాయం జరుగుతోంది."

"ఇలాంటి వాళ్ళకు ఉద్యోగాలిస్తే పనులెలా తగలబడతాయో తెలిసిందే" -ఇవన్నీ వ్యాఖ్యానాలే.



ఇదంతా పరోక్షంగా వెల్లడించే అక్కసులాంటిదయితే.. కించపరిచే కామెంట్లు సూటిగా ఉంటాయి. వాడు రిజర్వేషన్ కేటగిరీ... రిజర్వేషనోడు... 'ముద్దుబిడ్డ'... ఇలా అంటుంటారు.

నేరుగా అదే వ్యక్తితో మాట్లాడేప్పుడు "నీకు రిజర్వేషన్ ఉండటంతో గెయినయ్యావోయ్"

"మాదేం ఉందిలేవోయ్... రోజులు మీవీ.."

"బంగారం లాంటి కులంలో పుట్టావు అందుకే ఈ లక్కీ" - ఇలా అంటుంటారు.

ఇలాంటి వ్యాఖ్యానాలు.. తరతరాలుగా అణచివేతతో వెనుకబడి ఉన్న ఆ 'రిజర్వేషన్ కేటగిరీ' వాళ్లను ఎంతగా బాధిస్తున్నాయో అర్థం చేసుకోరు. అసలు బాధించడమే ఉద్దేశం అయినపుడు అర్థం చేసుకోరనుకోండి. అసలు అంత 'మంచి' కులం, 'లక్కీ' కులం అయితే ఆ కులాన్ని, కులపోళ్ళనూ ఎందుకు గౌరవించరు? గౌరవించరంతే. అంతే కాదు... 'పెద్ది'ంటోళ్ళు.. పెద్దమాంసమోళ్ళు లాంటి కామెంట్లూ చేస్తారు. ఎందుకంటే సామాజికంగా కూడా వారు కుంచించుకుపోయేట్లు చేయడమే వారి ఉద్దేశం.

ఈ వ్యాఖ్యానాలు తట్టుకోలేకే కొందరు రిజర్వేషన్‌ను వదులుకున్న దాఖలాలు ఉన్నాయి. మరికొందరు కులం దాచుకుని తిప్పలు పడుతున్నారు.

తరాలుగా వెనుకబడిన వర్గాన్ని అభివృద్ధి చేయడానికి రాజ్యాంగం కల్పించిన వసతిని సైతం ఉపయోగించుకోనివ్వని పరిస్థితి ఇది.

వాస్తవమైన శక్తికి రిజర్వేషన్ కూడా తోడ్పడి అభివృద్ధిలోకొచ్చిన వారిని సైతం ఈ కామెంట్లు వెంటాడుతున్నాయి. ఎంతో ప్రజ్ఞ కలిగిన మేధావి కె.ఆర్.నారాయణన్ దేశాధ్యక్షుడయితేనే 'దళితుడికి అవకాశం ఇచ్చాం' అని పాలకులే జబ్బలు చరుచుకున్న పరిస్థితి మనది.

కావున ఇలాంటి వ్యాఖ్యానాలను, పదాలను విడిచి విశాల, సామాజిక దృష్టిని అలవరుచుకోవడం ఎంతైనా అవసరం. ★

పాఠక స్పందన

మనసును కలచివేసిన 'ప్రేమగీతం'

నవంబర్ 24 ఆదివారం అనుబంధంలో రియల్ స్టోరీ శీర్షికన ప్రచురించిన 'ప్రేమగీతం' ఆసక్తిదాయకంగా వుంది. ఎలిజబెత్ బ్రౌనింగ్‌ను గురించిన విషయాలను అందులో చక్కగా వివరించారు. చిన్నప్పటి నుంచి చాలా ప్రేమగా పెంచిన తండ్రి ప్రేమ వివాహం చేసుకున్నందుకు ఎలిజబెత్‌ను, ఆమె కొడుకుని తిరస్కరించడం బాధ కలిగించింది. ఎలిజబెత్‌ను రాబర్ట్ బ్రౌనింగ్ చివరిదాకా ఏ కష్టమూ కలిగించకుండా చాలా ప్రేమగా చూసుకోవడం, ఆమె చనిపోయిన అనంతరం మరో వివాహం చేసుకోకపోవడం కూడా మనసుల్ని చాలా హత్తుకుంది. అలాగే బాలల కథ కవర్ స్టోరీ కూడా బాగున్నాయి.

- టి.ప్రతిభ, శాలిగౌరారం, నల్గొండ జిల్లా; **సృజన,** నరసరావుపేట; **మానస,** విజయవాడ; **వెంకట్,** హైదరాబాద్

ఉత్తేజపరచిన జాలాది ఇంటర్వ్యూ

నవంబర్ 24 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన జాలాది గారి ఇంటర్వ్యూ చాలా బాగుంది. ఆయన భావాలు అందర్నీ ఉత్తేజపరుస్తాయి. అవి నిస్పృహభరితమైన ప్రస్తుత సమాజ చీకట్లను పారద్రోలి కాంతి రేఖలు. ఇలాంటి ఇంటర్వ్యూలు మరెన్నో రావాలని ఆశిస్తున్నాను. అలాగే మానవతా వాది కాళోజి గారి గొడవ పాఠకలోకానికి అందించిన రవిగారికి అభినందనలు.

- పి.ప్రభాకర్‌రావు, హైదరాబాద్

మనలోమాట బాగుంది

నవంబర్ 17 ఆదివారం అనుబంధంలో ప్రచురించిన మనలోమాట 'సున్నం పని' చాలా బాగుంది. ఏ పనిలో ప్రావీణ్యం వున్న వారు ఆ పనిలో చక్కగా రాణించగలరని, అన్ని పనులు మనమే చేసుకుందామనుకుంటే అవి ఎలా ముదనష్టం అవుతాయో చక్కగా వివరించారు. అలాగే కవర్ స్టోరీ స్ఫూర్తి దాయకంగా వుంది. అందులో చైనా కమ్యూనిస్టు పార్టీ చరిత్ర గురించి చక్కగా వివరించారు. చైనాలో అమలవుతున్న సంస్కరణలకూ, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల్లో అమలవుతున్న సంస్కరణలకూ మధ్య చక్కటి విభజన రేఖను చూపారు.

- కమల్, మచిలీపట్నం